శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సింగపూర్ అధికారిక పర్యటనకు.. మంత్రి నారాయణ

- మంత్రి నారాయణ కు ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం ఫోరం
- సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ

నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు సింగపూర్ చేరుకున్నారు. సింగపూర్ విమానాశ్రయంలో మంత్రి నారాయణకు సింగపూర్ తెలుగుదేశం ఫోరమ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి ని సాదరంగా ఆహ్వానించారు.

❍ అనంతరం సింగపూర్ తెలుగుదేశం ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫోరమ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు రాష్ట్రాభివృద్ధిపై చూపుతున్న ఆసక్తి, అనుబంధం ప్రశంసనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఏకతాటిపై నిలిచి రాష్ట్ర పురోగతికి తోడ్పడటం ఆనందదాయకమని తెలిపారు. రేపటి నుంచి సింగపూర్ ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొననున్నారు.

నిర్ణీత గడువులోపు అర్జీల పరిష్కరణ

- పరిష్కార వేదికకు 298 అర్జీలు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హరిశ్చంద్రారెడ్డి తెలుగు గంగ స్పెషల్ అధికారి వంశీ కృష్ణ, డి.పీ.ఓ వసుమతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతో పాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు సోమవారం మొత్తం 298 అర్జీలు రాగా దాంతో ప్రధానంగా రెవెన్యూ 128, మునిసిపల్ శాఖ 24, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 22, పోలీస్ శాఖ 22, మరిన్ని తదితర శాఖలు ఉన్నాయి.

మత్స్యకారులకు ఎల్లవేలలా అండగా ఉంటాం

- మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మత్స్యకారులకు ఎల్లవేలలా అండగా ఉంటూ వారి వెంటే ఉంటామని మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యఉలు కాకాని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కావలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలసి సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. మత్స్యకారుల పొట్ట కొట్టేలా కూటమి సర్కార్ నిర్ణయాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. మత్స్యకారుల ఆస్థి అయిన జువ్వలదిన్నె షిపింగ్‌హార్బర్‌ను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం దారుణం అన్నారు. మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు కానీ పారిశ్రామికీకరణ పేరిట ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ ఆస్థులను కట్టబెడుతూ మత్స్యకారుల పొట్ట కొట్టడాన్ని సహించబోమని తెలిపారు. బొట్లుచోరీ మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని వెల్లడించారు. జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్‌ను కూటమి ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన వెంటనే జువ్వలదిన్నె షపింగ్ హార్బర్‌లో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన స్థలాన్ని రద్దుచేసి మత్స్యకారులకు తిరిగి అప్పగిస్తామని తెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తయిన జువ్వలదిన్నె షిపింగ్‌హార్బర్ ప్రాజెక్టును, కేవలం రాజకీయ కక్షతోనే అడ్డుకుంటున్నారు అన్నారు. టిడిపి హాయంలో కేవలం ప్రతిపాదనలకే పరిమితమైన షపింగహార్బర్ కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఏమి చేయకుండానే ఏదో సాధించినట్లుగా షాడో ముఖ్యమంత్రి నారాలోకేష్ జువ్వలదిన్నెలో పర్యటించి శంకుస్థాపనలు చేయడం హాస్యాస్పదం అన్నారు. మేముపరిశ్రమల స్థాపనకు వ్యతిరేకం కాదు పరిశ్రమల పేరుతో జీవనోపాదిని దెబ్బతీసే మీ చిలక కొట్టుడు వ్యవహారాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. మత్స్యకారులకు అండగా మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రావడంజరిగిందని తెలిపారు. వైఎస్ జగన్ షిపింగ్‌హార్బర్ పర్యటన విజయవంతం కావడానికి సహకరించిన మత్స్యకారులకు సమన్వయకర్తలుగా ప్రత్యేకంగా వైసిపి జిల్లా అధ్యక్షులుకాకాని గోవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి ప్రభుత్వం రాగానే హర్బర్ స్థలాన్ని తిరిగి మత్స్యకారులకు అప్పచెప్పడం జరుగుతుందని తెలిపారు. బోట్ల వ్యవహారంలో అసలు సూత్రదారులను వదిలేసి పోలీస్, అధికారులను మాత్రమే బలిపశువులు చేశారన్నారు. దొంగలించి బోట్లను సీజ్ చేసి వాటిని తిరిగి హర్బర్‌లో యదాస్థానంల ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరి చలపతి, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేకపాటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

చంద్రబాబు అభివృద్ధికి సాక్ష్యం అమరావతి రాజధాని తీసుకురావడమే

ఉదయగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతి కుమారి, మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖరరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో రాష్ట్ర సిఎం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయగిరి ట్యాంక్ బండ్ మీద నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ ఏర్పాటు చేశారు. అనంతరం సభా ప్రాంగణం దగ్గర భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఆరాధ్య దైవం ఐదు కోట్ల ఆంధ్రుల అభిమాన నాయకుడు అమరావతి రాజధాని సాధకుడు పేదల గుండెల్లో ఆరాధ్య దైవం మన చంద్రబాబు, చంద్రబాబు చేసే అభివృద్ధిని చూసి అభినందించాలి కానీ విమర్శించకూడదు చంద్రబాబు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నారు ఇటువంటి ముఖ్యమంత్రి మన చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. అనంతరం నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులకు ప్రజలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్ తో పాటు తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు జన్మదినం కానుక

- బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్ కాంప్లెక్స్ తాత్కాలిక ప్రారంభోత్సవం

బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త పి-4 విధానంలో బుచ్చిరెడ్డిపాళెంలో నిర్మించిన బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్ కొన్ని కారణాల వల్ల తాత్కాలికంగా ప్రారంబిస్తున్నట్లు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలో తేజా బిల్డర్స్ నిర్మాణం చేసిన కూరగాయాల మార్కెట్‌ను ప్రారంబించిన సందర్బంగా ఆమె మాట్లాడారు. తేజా డవలపర్స్ అధినేత శ్రీనివాసులురెడ్డి, పెంచలరెడ్డిని ఆమె అభినందించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం ప్రజల దశాబ్దాల కల అయిన మార్కెట్ కాంప్లెక్స్ ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు అభించనున్నాయన్నారు. ఈ మార్కెట్ కాంప్లెక్స్ మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ఆద్వర్యంలో ప్రారంభించాల్సి వుండగా వారు అధికార కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో సామాన్య వ్యాపారస్తులు ఎండలో ఉండలేకపోతుండడంతో వారి అవస్దలు గమనించి ముఖ్య అతిధుల రాక కోసం వేచి చూడకుండానే వ్యాపారుల కోరిక మేరకు మార్కెట్‌ను ప్రారంబించి ముఖ్యమంత్రికి కానుకగా అంకితం ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి మార్కెట్ పరిసర ప్రాంతాల్లో అన్నా క్యాంటిన్ నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. దీంతో కేవలం 5 రూపాయాలకే పేదలకు కడుపునిండా బోజనం అందుంతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నారని అందుకు నిదర్శనం తనను ఎమ్మెల్యేగా చేయడమేనని అన్నారు. ఈకార్యక్రమంలో సినియర్ నాయకులు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, మురళీ, జొన్నవాద దేవస్దానం మాజీ చేర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, పట్టణ టిడిపి గౌరవాధ్యక్షులు మల్లారెడ్డి, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు , రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, శేషయ్య, జనసేన నియోజకవర్గం నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాదవ్, క్లస్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు, జొన్నవాడ మాజీ సర్పంచ్ పెంచలయ్య, పెనుబల్లి మాజీ సర్పంచ్ పెంచలయ్య, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, మైనార్టీనాయకురాలు ఫర్వీనా, షబ్బీర్, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూబాషా, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, టిడిపి నాయకులు దుగ్గిశెట్టి హరినాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో విస్తృతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాల పంపిణీ

ఆత్మకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆత్మకూరు నియోజకవర్గంలో పలు శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆత్మకూరు లోని నెల్లూరుపాళెం సమీపంలోని ఎఎంసి ప్రాంగణంలో సిఎం 76వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిఎం చంద్రబాబు సంపూర్ణ ఆయుష్షుకోసం రాష్ట్ర దేవాదాయ వాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయుష్షు హోమం , ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

❍ కార్యక్రమానికి హాజరైన ఎంపి బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్ , రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్ ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో 23 మహిళా పొదుపు సంఘాలకు 4.40కోట్ల బ్యాంక్ లింకేజీరుణాల జంబో చెక్కును, ఐటిడిఎ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు, పట్టాదారు పాస్‌బుక్స్, పొజిషన్ సర్టిఫికేట్లు, డిఆర్‌డిఎ ద్వారా 158మంది విఒఎలకు మొబైల్ ఫోన్లు, రవాణా శాఖ ద్వారా వికలాంగులకు డ్రైవింగ్ లైసెన్సులుమంత్రి ఆనం సమక్షంలో అందజేశారు. గర్భిణీలకు సీమంతాలు ఘనంగా నిర్వహించారు. మంత్రి ఆనం సొంత నిధులతో రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులకు ట్రాక్‌సూట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 6మంది లబ్ధిదారులకు 2,72,698 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రమాదంలో మరణించిన టిడిపి కుటుంబ సభ్యునికి చెందిన మర్రిపాడు మండలం భీమవరం గ్రామ కుటుంబానికి 5లక్షల ఇన్సూరెన్స్ చెక్కునఉ అందజేశారు. దేవాదాయ శాఖ ద్వారా వివిధ పథకాల కింద ఆలయాల నిర్మాణాలకు ధూపదీప నవేద్యం ద్వారా ఆలయాలకు నిధులు మంజూరుపత్రాలను మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు , అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నెల్లూరులో పండుగలా చంద్రన్న జన్మదిన వేడుకలు

- మంత్రి నారాయణ ఆదేశాలతో సిటీలో అంబరాన్నంటిన సంబరాలు
- 76 కేజీల కేక్ కటింగ్‌తో ముఖ్యమంత్రికి నెల్లూరు నీరాజనం
- పేదలకు చీరల పంపిణీ, అన్నదానాలతో సేవా కార్యక్రమాలు చేసిన టీడీపీ నేతలు
- బాణా సంచా మోతతో దద్దరిల్లిన నెల్లూరు సిటీ

నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు పండుగలా జరిగాయి. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో తొలుత నర్తకీ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రమానికి భారీ గజమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం 76 కేజీల భారీ కేక్ కట్ చేసి, బాణాసంచాల మోతలు జయహో చంద్రన్న నినాదాల మధ్య సంబరాలు నిర్వహించారు. పేదలకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం ములిముడి బస్టాండ్ వద్ద రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు కపిర రేవతి ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడితే, నేడు చంద్రబాబు ప్రపంచం గర్వపడేలా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఆయన చరిష్మా వల్లే నేడు ఏపీకి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని స్పష్టం చేశారు. బాజాభజంత్రీల మధ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేస్తూ నగరమంతా పండుగ వాతావరణాన్ని నింపారు. మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధలు మాట్లాడుతూ 76 ఏళ్ల వయస్సులో కూడా 26 ఏళ్ల యువకుడిలా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగెడుతున్నారని కొనియాడారు. అమరావతి నిర్మాణంతో పాటు ప్రజా సంక్షేమం కోసం తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి శ్రమిస్తున్న మహానేత కింద పని చేయడం తమకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేతరెడ్డి, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, నగర అధ్యక్షుడు మామిడాల మధు, డివిజన్ ఇన్‌చార్జిలు స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ట్రీ గార్డ్సులను దొంగలించి స్క్రాప్‌గా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.నందన్ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సోమవారం మాట్లాడుతూ నగరవ్యాప్తంగా నాటిన మొక్కలను సంరక్షించే ట్రీగార్డ్స్‌లను ఎవరైనా దొంగలించి స్క్రాప్ పాత ఇనుప సామాన్ల దుకాణాదారులకు విక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని ఇనుప సామాను దుకాణదారులు ఇటువంటి వస్తువులను కొనుగోలు చేయకుండా దొంగలించిన ట్రీగార్డ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని కార్యాలయంల కమాండ్ కంట్రోల్ సెటర్ విభాగానికి తెలియజేయాలని కమిషనర్ సూచించారు. 7993794164 అనూష ఏఈ, సిసిసి టోల్‌ఫ్రీ నెంబర్ 08612356777, 8004251113కు ఫోన్ చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత సీఎం చంద్రబాబు

- అంగరంగ వైభవంగా సీఎం జన్మదిన వేడుకలు
- దార్శనికులు సీఎంకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు
- 40 అడుగుల భారీ కటౌట్ ఏర్పాటు చేసిన మత్స్యకారులు
- కటౌట్‌కు పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించిన మత్స్యకారులు

విడవలూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: అమరావతి నిర్మాత, అభివృద్ధి ప్రదాత, విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామచంద్రపురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులకు మత్స్యకారులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ కటౌట్‌కు మత్స్యకారులు పాలాభిషేకం చేశారు. డ్రోన్ సహాయంతో కటౌట్‌పై పుష్పాభిషేకం నిర్వహించారు. జై చంద్రబాబు, జై తెలుగుదేశం నినాదాలతో లక్ష్మీపురం గ్రామం దద్దరిల్లింది. చంద్రబాబు నాయుడు అంటే కేవలం పేరు కాదని, అదొక అభివృద్ధి బ్రాండ్ అని నాయకులు నినదించారు. ఈ సందర్భంగా ఆయన అందిస్తున్న సుపరిపాలనను కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధికి ఆటంకం కలగకుండా పాలన అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల వేళ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్న నవ్యాంధ్ర నిర్మాతకు ప్రజలందరూ అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈస్టన్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, ఇన్చార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెజవాడ మల్లేశ్వరి, జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, ఆవుల రవిచంద్ర, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, మత్స్యకార గ్రామ పెద్దలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా ప్రత్యేక కానుకగా విపిఆర్ నేత్ర

- కోవూరులో రెండో నేత్ర బస్సు ప్రారంభం
- గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ
- సేవలను వేగవంతం చేయడమే లక్ష్యం
- ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడి

విడవలూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: పేదల పక్షపాతిగా, ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విపిఆర్ నేత్ర కార్యక్రమం మరింత విస్తరించింది. ఇప్పటికే ఉదయగిరి ప్రాంతంలో సేవలు అందిస్తున్న ఈ కార్యక్రమం, ఇప్పుడు కోవూరు నియోజకవర్గానికి విస్తరించింది. విడవలూరు మండలం లక్ష్మీపురంలో విపిఆర్ నేత్ర రెండో బస్సు ప్రజల మధ్య ఘనంగా ప్రారంభమైంది. గ్రామానికి చేరుకున్న నాయకులకు స్థానికులు, మత్స్యకారులు గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అక్కడికక్కడే కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందజేశారు. చాలా కాలంగా చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, మహిళలు స్పష్టమైన చూపు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపంతో చాలామంది చూపు సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తాగునీరు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, విద్యా సహాయం వంటి సేవలు అందిస్తున్నామని, అదే సేవా తపనతో విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. సీఎం చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవలను ప్రారంభించడం ఆనందంగా ఉందని, ప్రజలకు ఇది తమ తరఫున ఒక చిన్న కానుక అని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి కంటి సేవలను చేరవేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు చరిత్రలో నిలిచే రోజు అని అన్నారు. ఇప్పటికే ఒక బస్సు ద్వారా వేలాది మందికి సేవలు అందించామని, సేవలను వేగవంతం చేయడానికే రెండో బస్సును ప్రారంభించామని తెలిపారు. త్వరలో మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రిని కోవూరు ప్రాంతానికి ఆహ్వానించే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. ఉదయగిరి ప్రాంతంలో ప్రారంభించిన సేవల ద్వారా వేలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, మొత్తం నియోజకవర్గాల్లో సేవలు పూర్తి చేయాలంటే మరింత సమయం పడుతుందని, అందుకే రెండో బస్సును తీసుకువచ్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారులు తమ కంటి సమస్యలకు పరిష్కారం చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. "మళ్లీ స్పష్టంగా చూడగలుగుతున్నాం" అంటూ ఆనందం వ్యక్తం చేశారు. జెట్టీ ఏర్పాటుపై హామీ స్థానికంగా ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేయాలని మత్స్యకారులు కోరగా, సంబంధిత ప్రాంతంలో జెట్టీ ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తుమ్మల లక్ష్మయ్య, బెజవాడ మల్లేశ్వరి, తహశీల్దార్ కె. చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి మరియు ఆవుల రవిచంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత విద్యావంతులై ఆదర్శంగా నిలవండి

కమిషనర్ వై.నందన్



నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : నిరుపేదలకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత విద్యను కల్పించాలన్న ఉన్నత లక్ష్యంతో పట్టణ పురపాలక శాఖమంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనలతో ఏర్పాటు చేసిన విఆర్‌మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యావంతులుగా ఎదిగి అందరికి ఆదర్శంగా నిలివాలని కమిషనర్ వై.నందన్ ఆకాంక్షించారు. స్థానిక విఆర్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ప్రాంగణంలో 180మంది విద్యార్థులకు ప్రీగ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్, మోడల్స్‌ను సోమవారం అందజేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనపరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చింతాల వెంకటరావు, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ వెంకటరమణ, అసిస్టెంట్ హెచ్ఎం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, హరిత, చంద్రకళ, ఎంఈఓ హమీద్ 436 మంది ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

జెండాదిబ్బలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

సంగం ఏప్రిల్ 20 ప్రభాతవార్త : సంగం మండలం జెండాదిబ్బ మరియు అరవపాళెం టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పర్వతాల వెంకటరత్నం యువ నాయకులు సంగం మండలం తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య ఆద్వర్య ంలో జెండాదిబ్బ గ్రామంలోని సచివాలయం సెంటర్‌లోని మూడువీధిల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు కేకు కోసి పాలాభిషేకం చేసి ఘనంగా నిర్వహించారు. పర్వతాల వెంకటరత్నం కేకు కోయగా యువనాయకులు నెల్లూరు పెంచలయ్య పాలాభిషేకం చేసి బర్తడే కేకు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి తాలూరు కిషోర్, స్కూల్ వైస్ చైర్మన్ మైనార్టీనాయకుడు సయ్యద్ సన్నావుల్లా సంగం మండలం బిసి సెల్ అద్యక్షులు కందుకూరు నాగరాజ్, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య, గ్రామ ఎస్‌సిసెల్ అద్యక్షులు తోర సీనయ్య, మైనార్టీనాయకులు ఎస్‌కె రషీద్, సీనియర్ నాయకుడు అత్తిపాటి కృష్ణయ్య మహిళలు, కార్యకర్తలు అబిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.పెద్ద ఎత్తున కౌటౌట్ల కట్టి అభిమానాన్ని చాటుకున్నారు.

తన్నీరు వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రసన్న

బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీకి చెందిన టిఎన్ఆర్ కళ్యాణ మండపం అధినేత తన్నీరు నరసింహారావు సతీమణి తన్నీరు సరోజనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 18 వవార్డులో ని వారి నివాసానికి వెళ్ళి మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం మునిసిపాల్టీ వైసిపి అధ్యక్షులు షేక్ షాహుల్, బుచ్చి రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు మోర్ల జయంతి, కందుకూరు యానాదిరెడ్డి, వైసిపి నాయకులు మోర్ల భరత్, కడివేటి శ్రీనివాసులురెడ్డి ,పి. పెంచలయ్య, స్దానిక నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు పరితపించే మహోన్నతమైన వ్యక్తి సిఎం చంద్రబాబు

- మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి



చిల్లకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు పరితపించే మహోన్నతమైన వ్యక్తి సిఎం చంద్రబాబు నాయుడు అని మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జ్యోతి వే బ్రిడ్జ్ వద్ద ఏర్పాటై ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి, కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఎం చంబ్రాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ గూడూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీకి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టాభిరామిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, గుండాల లీలావతి, కోట సతీష్ యాదవ్, కీరవాణి, త్రివిక్రమ్, మూగ శంకరయ్య, మాజీ సర్పంచ్ గిద్దలూరు సుమలత, సాయి, సూరి, వినయ్ రెడ్డి, శివకుమార్, వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

గూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గూడూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, టిడిపి నాయకులు భోజనం చేశారు. వచ్చిన పేదవారితో ఆహార రుచి శుభ్రతపై అడిగి తెలుసుకున్నారు తోపుడుబండ్ల వ్యాపారస్తులకు గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్యాంటీన్లలో ఈరోజు చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి భోజనానికి అయ్యే ఖర్చును అందజేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో జన్మభూమి డైలీ యువర్ సీఎం ఇలా అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదన్, కిరణ్ కుమార్, చెంచురామయ్య, శ్రీనివాసులు, అబ్దుల్ రహీం, వాటం బేదు హరి కుమార్, పెంచలయ్య, వెంకటేష్, మట్టం శ్రావణి రెడ్డి, భారతి, శ్రీదేవి, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత పంటల భీమాను ప్రభుత్వ అమలు చేయాలి

- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి

- బుధవరపు బాలాజీ జిల్లా అధ్యక్షులు భారత చైతన్య యువజన పార్టీ



నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లాలో రబీ సీజన్ ఉత్సాహంగా సాగిన రైతు భరోసా పథకంగా చెప్పుకునే పంటల బీమా పథకం ప్రభుత్వ నిలిపివేసిందని, భారత చైతన్య యువజన పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ జిల్లా కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. గత ఏడాది అక్టోబర్‌లో రబీ సీజన్ మొదలై మార్చినాటికి పూర్తయిన ఏప్రిల్ నెల రెండో వారం అయిన ఒక్క రైతు కూడా బీమా జాబితాలో నమోదు కాలేదు. జిల్లాలో సాగు విస్తీర్ణం లక్షల ఎకరాలు దాటిన భీమా నమోదు శూన్యంగా ఉండటం వ్యవసాయ రంగాన్ని ఆందోళనకు గురి చేస్తున్నదని ఆయన అన్నారు. ఉచిత బీమా పథకం రద్దు రైతులు పై ప్రీమియం భారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంగా ఉండటం ఈ దుస్థితికి కారణమని రైతుల ఆవేదన చెందుతున్నారని బాలాజీ అన్నారు.రబీ సీజన్లో రైతులు విస్తృతంగా సాగు చేపట్టారు నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాలలో వరి ,మొక్కజొన్న, పొగాకు వంటి పంటలు ఎక్కువగా సాగయ్యాయి.ఇప్పటికే రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎరువుల ధరలు పెరగడం, విత్తనాలు ఖర్చు, కూలీల కొరత, విద్యుత్ అంతరాయం, మార్కెట్లో ధరల అనిశ్చితి ఇలాంటి పరిస్థితుల్లో భీమా ప్రీమియం కూడా రైతు చెల్లించాలని ప్రభుత్వం చెబితే చిన్న సన్న కారు రైతు ముందుకు ఎలా వస్తాడని బీసీవై పార్టీ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఏసీ సభ్యులు డాక్టర్ గుంజి నరసింహారావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమ గోపాల్, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు గారా వెంకటరమణయ్య, సెల్వం, వెంకట్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమించిన ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు

-ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే ఫీజుల వసూళ్లుచేయ్యాలి

-పాఠశాలల్లో పుస్తకాలు,యూనిఫామ్స్,విక్రయాలను ఉపేక్షించం

- పాఠశాలల నిర్వాహకులను హెచ్చరించిన డిఈఓ బాలాజీరావు

నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త-విద్య : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమిస్తున్న జిల్లాలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలా జీ రావు హెచ్చరించారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. జిల్లాలోని అనేక పాఠశాలలపై ప్రజా సంఘాలు, విద్యార్థి, సంఘాలు, పేరెంట్స్ కమిటీలు వచ్చి జిల్లా కలెక్టర్ హిమా న్షుశుక్లా, తమకు ఫిర్యాదులను ఇవ్వటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వా హకులు ప్రభుత్వ నిబంధనలన మేరకు ఫీజులు వసూళ్లచేయ్యాలన్నారు. అలాగే ఆయా పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం , షూస్‌లను విక్రయిచేందుకు అనుమతులు లేవని, అలా చేసే ఉపేక్షించబో మని హెచ్చరించారు. పాఠశాలల పేర్లలో ఒలింపియాడ్, ఇంటర్నేషనల్, టెక్నో, ఈ టెక్నో, మెడికల్ వంటి పేర్లతో నడపటం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ ఈ నియమాలను దృష్టిలో ఉంచుకని పాఠశాలలు నిర్వహించాలని లేకుంటే ఆయా పాఠశాలల అనుమతులు రద్దుచేస్తామన్నారు. అలాగే జిల్లాలోని అన్నీ మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలను తనిఖీచేసి తమకు ఎప్పటికప్పుడు నివేదికలు పంపిచాలని ఆదేశించారు.

సాగు చేసుకుంటున్న గ్రామస్తులకు పట్టాలు మంజూరు చేయండి



నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా ఆమంచర్ల పంచాయతీ మట్టంపాడు గ్రామంలో సాగు చేసుకుంటున్నా రైతులకు భూ ములు పటానికివ్వాలని సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కను ప్రాంగణంలో జరిగిన ప్రజా విజ్ఞప్తిల దినంలో జెసి మొగలి వెంకటేశ్వర్లు వినతి పత్రం సమర్పించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మట్టంపాడు గ్రామ సర్వేనెంబర్ మూడులో 500 ఎకరముల ఇనాం భూమి కలదు అన్నారు. ఈ ఇనాం భూమిలో 1960 సంవత్సరంలో మెట్టుకూరు రాజగోపాల్ రెడ్డికి 384 ఎకరములను అమ్మడం జరిగిందన్నారు. ఈ భూమిని కాంపెన్సేషన్ తీసుకొని ఇనాం భూమిగా ప్రభుత్వానికి హాండ్ ఎవర్ చేశారు. ఈ భూమిలో 110 ఎకరములు భూమిని చదును చేసుకుని 40 సంవత్సరాల నుంచి పంటలు సాగు చేసుకుంటున్నామని వారు తెలిపారు. మరలా ఇప్పుడు సదరు రాజగోపాల్ రెడ్డి కుమారుడైన చంద్రశేఖర్ రెడ్డి 6 శాతం వడ్డీతో ప్రభుత్వానికి చెల్లించి 20 కుటుంబ సభ్యుల పేర్ల తో పట్టాదారు పాస్ పుస్తకాలను పొందారున్నారు. కలెక్టర్ శ్రీకాంత్ ఈ పట్టాలను పట్టాదారు పాసుపుస్తకాలు చెల్లవని సీసీఎల్ఏ కోర్టుకి ఈ భూములను సరెండర్ చేశారు. 110 ఎకరములలో సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్య త

- జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాస్ రెడ్డి - ఘనంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: నగరంలోని జిల్లా అగ్నిమాపక కార్యాలయం, అగ్నిమాపక కేంద్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమం సందర్భంగా నెల్లూరు పట్టణంలోని హాస్పిటల్స్, స్కూల్స్, పరిశ్రమల యాజమాన్యాలు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, షాపింగ్ మాల్స్ నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక సెమినార్ మరియు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపకాధికారి వి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం. రాజా పాల్గొని, భవనాలలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలను వివరించారు. ముఖ్యంగా నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనలు, ఫైర్ సర్వీస్ యాక్ట్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, భవనాల్లో అత్యాధునిక ఫైర్ ఫైటింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వారోత్సవాల సందర్భంగా గత వారం రోజులుగా స్కూల్స్, హాస్పిటల్స్, పెట్రోల్ బంక్స్, గ్యాస్ గోడౌన్స్, అపార్ట్‌మెంట్లలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు అతికించి, కరపత్రాలు పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు అగ్ని భద్రతపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్‌ను ఆంబర్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది సందర్శించి, సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ ముగింపు వేడుకల్లో నెల్లూరు ఫైర్ స్టేషన్ సిబ్బంది, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాలకు ప్రకృతి వ్యవసాయం శాశ్వత పరిష్కారం



దగదర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : దగదర్తి మండలంలోని ఏపీసీఎన్ఎఫ్ కేడర్‌అండ్ ఆర్ఎస్‌కే ఫంక్షనరీలకు ఉద్దేశించి రూపొందించిన ప్రత్యేక సెషన్ ప్లాన్ ఆధారంగా రెండు రోజుల సామర్థ్య వృద్ధి(కేడర్) శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఫీల్డ్ విజిట్‌తో ప్రారంభమై, వ్యవసాయ రంగంలో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఫీల్డ్ స్థాయి సిబ్బందిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ స్టాల్‌ను ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఖనియ్య, ఏడీఏ నాగరాజు, ఏవో శ్రీధర్‌రెడ్డి, ఏఈఓ పెంచలరాజు, ఎంఎల్‌టీ హరిచందన కార్యక్రమంలో పాల్గొని మార్గనిర్దేశం చేశారు. మొదటి రోజు శిక్షణలో భాగంగా పాల్గొనేవారిని అనంతరం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి ప్రాయోగికంగా వివరణ ఇచ్చారు. ముఖ్యంగా పెరికెల మాల్యాద్రి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, అక్కడ అమలవుతున్న వెజిటేబుల్ ఏ గ్రేడ్ మోడల్, పీఎండీఎస్ ఫీల్డ్స్‌ను పరిశీలించారు. అలాగే కూరగాయాలతో అంతర పంటలుగా సాగుచేస్తున్నడ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించి, ఆ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం యొక్క అన్ని 9 సూత్రాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ శిక్షణలో ట్రెయిన్డ్ ఏపీసీఎన్ఎఫ్ కేడర్, ఆర్ఎస్‌కే ఫంక్షనరీలు, వీఏఏలు, వీహెచ్ఏలు సక్రియంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఎల్‌నినో ఎఫెక్ట్ పై సమగ్రంగా చర్చిస్తూ, దాని కారణాలు, వ్యవసాయంపై పడే ప్రభావాలు, సూక్ష్మనిక స్థాయిలో కనిపిస్తున్న మార్పులను వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, ఎండలు పెరగడం, నీటి కొరత, పంటల దిగుబడులు తగ్గడం వంటి సమస్యలను విశ్లేషించారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన ముఖ్యమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా సీడ్ పెల్లెటైజేషన్, ద్రవ జీవామృతం, బీజామృతం తయారీ, వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ పద్ధతులు విత్తన మొలక శాతం పెంచడం, పంటలకు ప్రారంభ దశలో రక్షణ కల్పించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకమని వివరించారు. రెండవ రోజు దగదర్తి మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కన్నయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎల్‌నినో ఎఫెక్ట్ ప్రభావాలను సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి ప్రకృతి వ్యవసాయం మాత్రమే స్థిరమైన, దీర్ఘకాలిక పరిష్కారం అని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులను రైతులు తమ ఇంటి అవసరాలకు పండించుకోవడమే కాకుండా మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని శ్రీధర్‌రెడ్డి మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఏపీసీఎన్ఎఫ్ కేడర్, ఆర్ఎస్‌కే ఫంక్షనరీలు వాతావరణ మార్పులపై లోతైన అవగాహనతో పాటు, రైతులకు సరైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించడానికి మరింత సామర్థ్యాన్ని పొందారని నిర్వాహకులు తెలిపారు.

ప్రతిభావంతులకు ఎమ్మెల్యే అభినందనలు



కోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : కోట జిల్లా పరిషత్ ప్లస్ టూ ఇంటర్మీడియట్ టాపర్స్‌గా నిలిచిన నలుగురు విద్యార్థులను సోమవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సన్మానించారు. కోట జిల్లా పరిషత్ క్రీడామైదానంలో సీఎం చంద్ర బాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరి ంచుకుని జరిగిన ఈ కార్యక్రమంలో నందిపాక మహిత 980 మా ర్కులు (బైపిసి), మల్లి శ్రావణి 971మార్కులు (బైపిసి), పి.జాహ్నవి 854 మార్కులు (ఎంపిసి), పి.నక్షత్ర 871 మార్కులు (ఎంపిసి)లను ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌తో పాటు ఎంఎల్‌సి, జిల్లా టిడిపి అధ్యక్షుడు బీద రవిచంద్రలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు చదువే ఆయుధంగా కష్టపడి చదివి మంచి ఫలితాలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ విద్యార్థులను కష్టపడి చదివించిన పాఠశాల ఉపాధ్యా యులను, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మస్తానయ్య, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, తహశీల్దార్ కె.జయజయరావు, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్, నౌషాద్, షంషుద్దిన్, దారా సురేష్, చెంగల్‌రావు, చల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చి కొత్త కమీషనర్‌గా చిన్నబాబు

బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార : బుచ్చిరెడ్డిపాళెం కమీషనర్ బాలకృష్ణ బదిలీ అయార్యు.ఆయన స్దానంలో బుచ్చి మున్సిపాల్టీ నూతన కమీషనర్‌గా ఇనమల చిన్నబాబుని నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నబాబు నెల్లూరు కార్పోరేషన్ నుండి ఇక్కడికి బదలీ అయ్యారు. సోమవారం ఆయన మున్సి పల్ కార్యల యంలో బాధ్యతలు స్వీకరించారు.కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

శక్తి యాప్‌పై అవగాహన పెంచుకోవాలి



కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌ను ప్రతి మహిళ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడవచ్చని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలు , చిన్నారుల భద్రత, రక్షణ కోసం శక్తి యాప్‌పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.తల్లిదండ్రులు బయటకు వెళ్లే సమయంలో తెలిసిన వారి దగ్గర వదిలేసి వెళ్తుంటారని, అటువంటి సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రాముఖ్యతను ఇస్తూ శక్తి యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రమాదాలు జరగకుండా యాప్‌ను ఉపయోగిస్తూ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీడీపీవో శారద మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎప్పుడైనా అకస్మాత్తుగా ప్రమాదాలు జరిగితే యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎస్సై ముత్యాలరావు, వెలుగు ఏపీఎం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు, ఐసీడీఎస్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

జలహారతిని విజయవంతం చేద్దాం

కోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : జలహారతి-జలధార కార్యక్రమాలను విజయవంతం చేయాలని నీటిపారుదలశాఖ ఏఇ మునిరత్నం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని సచివాలయాల అసిస్టెంట్ ఇంజినీర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఇ మునిరత్నం మాట్లాడుతూ జలధార-జలహారతి విధివిధానాలను వివరించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చెరువులు, కల్వర్టులు, ఫీడ్ ఛానళ్లు, సప్లై ఛానళ్లు, సొన కాలువల మరమ్మతులను ఉపాధి హామీ పథకంలో అనుసంధానం చేసి కూలిల చేత పనులు చేయాల్సి ఉందన్నారు. రానున్న వర్షాకాలం లోపు పనులు వేగవంతం చేయాల్సి ఉందన్నారు. ప్రజలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆయా గ్రామాల జలసంఘాల అధ్యక్షులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్ పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు వంటి మహానాయకుడు వద్ద పని చేయడం మా అదృష్టం



నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త -వైద్యం : నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీకార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెట్ శివ ప్రసాద్, రుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకులు, టీడీపీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర ముఖ్యమంత్రి అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా తెలుగుజాతికి గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అయితే ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అటువంటి మిషనరీ నాయకుడి వద్ద పని చేయటం తమ అదృష్టమని అన్నారు. కేవలం చంద్రబాబునాయుడు చరిష్మా వల్లే ఆంధ్రరాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో పెట్టుబడి దారులు పారిపోయారని సంక్షేమం అభివృద్ధిని సమతుల్యంగా పాటిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. మారుతున్న తరాలకు అనుగుణంగా ఏఐను తీసుకువచ్చారని క్వాంటం కంప్యూటర్స్‌ను ఆంధ్ర రాష్ట్రానికి తీసుకొచ్చారని తెలిపారు. ఇటువంటి మహానాయకుడు ఆంధ్ర రాష్ట్రానికి ఉండటం మన అదృష్టం అని చంద్రబాబునాయుడు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఆయనకున్న తెలివితేటలు విజన్ మరే నాయకుడికి లేవని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సర్వనాశనం అయిపోయిన రాష్ట్రాన్ని నిలబెడుతూ రాష్ట్రం గర్వపడే విధంగా పాలన నిర్వహిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు గురించి చెప్పాలంటే 24 గంటల సమయం పడుతుందని అటువంటి నాయకుడి వద్ద పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఆయన నాయకత్వంలో ఒక సైనికుడలా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ల పాక అనురాధ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు జెన్నీ రమణయ్య, పనబాక భూలక్ష్మీ, చంచల బాబుయాదవ్, పెంచల్ నాయుడు, ఊరందూరు సురేంద్రబాబు, కనపర్తి గంగాధర్, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, ధర్మవరపు సుబ్బారావు, పిట్టి సత్యానాగేశ్వరరావు, పీఎల్ రావు, నన్నేసాహెబ్, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కువ్వారపు బాలాజీ, రసూల్, హయత్ బాబా, పముజుల ప్రదీప్, దారా మల్లి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేని కలిసిన ఎంపీపీ దంపతులు

బిట్రగుంట ఏప్రిల్ 20 ప్రభాతవార్త కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బోగోలు మండలం ఎంపీపీ మేకల సుజాత ఆమె భ ర్తమ రియు వైఎంఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాసులు సోమవారం ఆయన స్వగృహంలో కలిశారు. ఇటీవల బోగోలులో మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డిని కలిసిన పిదప మీదట జరిగిన పరిణామాలపై వారు ప్రతాప్ కుమార్ రెడ్డి కివివరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధిపై సానుకూలంగా చర్చించారు.

గ్రీవెన్స్ డేలో 15 అర్జీలు.. త్వరగా పరిష్కారం:తహాశీల్దార్ చంద్రశేఖర్



విడవలూరు,ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మండల తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మొత్తం 15 అర్జీలు తహాశీల్దార్ కె. చంద్రశేఖర్‌కు అందజేశారు. వచ్చిన అర్జీలలో ముఖ్యంగా మరణ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ పత్రాలలో ఉన్న తప్పిదాల సవరణ, పాస్ పుస్తకాల మంజూరు, భూ సమస్యల పరిష్కారం వంటి అంశాలు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహాశీల్దార్ కె. చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రతి అర్జీని ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ స్వర్ణలత, మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



రాపూరు,ఏప్రిల్20ప్రభాతవార్త : జాతియ అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఇందులో భాగంగా రాపూరులోని అగ్నిమాపక కేంద్రం కార్యలయంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖాధికారి కుప్పయ్య మాట్లాడుతూ జాతియ అగ్నిమాపక వారో త్సవాల సందర్భంగా రాపూరులో వారం రోజుల పాటు వివిద ప్రాంతలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు తమ శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలు, మాక్ డ్రిల్ వంటివి నిర్వహించనట్లు తెలిపారు. అర్పిత చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల సందర్బంగా రాపూరు మండలంలోని పలు గ్రామాలలో అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన మాక్ డ్రిల్, అవగాహన ద్వారా ప్రజలకు అగ్ని ప్రమాదాలు సంబవించినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు వున్నారు.

రేషన్ పంపిణీలో అలసత్వం వద్దు



కోవూరు, ఏప్రిల్20 ప్రభాతవార్త : కోవూరులో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లు రేషన్ పంపిణీలో అలసత్వం లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కారానయలయంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన చౌక డిపో డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 30వ తేదిలోగా 60 సంవత్సరాల వృద్ధులకు పంపిణీ పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. వేళలు పాటిస్తూ నిర్దేశించన సమయానికి సరుకులు పంపిణీ చేయా లన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. డిప్యూటీ తహసీల్దార్ బాలకోటమ్మ, డీలర్లు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలోనే బలవర్ధకమైన పౌష్టికాహారం

కోవూరు, ఏప్రిల్20 ప్రభాతవార్త : చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే లభిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తమ బిడ్డలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల అన్నారు. కోవూరు చెర్లోపాలెం గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భవతులకు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయట అంగళ్లలో దొరికే జంక్ ఫుడ్ వలన పిల్లల్లో అనారోగ్యం ఎక్కువగా సోకే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతాన్ని పిల్లలకు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది పలు ఆరోగ్యకరమైన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

లారీల ఎఫ్‌సి సర్టిఫికెట్ల మంజూరులో అవకతవకలు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త నెల్లూరు ట్రాన్స్పోర్ట్ బిజినెస్ ఫెయిర్నెస్ సర్టిఫికెట్స్ (ఎఫ్‌సి) మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని లారీ యజమాని బి. నాగరాజు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో జాయింట్ కలెక్టర్ మొగలి వెంకటేశ్వర్లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌సి సర్టిఫికెట్ల మంజూరు ప్రైవేటు సంస్థకు అప్పగించడంతో బ్రోకర్లు రాజ్యమేలుతున్నారని ఈ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం పారదర్శకంగా ఎఫ్సీలు మంజూరు జరగాలని ఆయన కోరారు.

వెంగారెడ్డిపాళెంలో సిఎం జన్మదిన వేడుకలు

సంగం ఏప్రిల్ 20 ప్రభాతవార్త : సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు జన్మదిన వేడుకలను స్కూల్ పిల్లల ఆద్వర్యంలో వెంగారెడ్డిపాళెం మాజీ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 76 వజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదినం సందర్బంగా ఆత్మకూరు నందు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆద్వర్యంలో 15 వేల మందిలో ఆయుష్షుహోమంను ఏర్పాటు చేయడం ఒక చరిత్ర అని కొనియాడారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు రోజా రమణి, సహోపాధ్యాయులు ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్, సుగుణ, పంచాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న విజనరీ లీడర్ సిఎం చంద్రబాబు నాయుడు

– ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ముత్తుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న విజనరీ లీడర్ సిఎం చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముత్తుకూరు అన్న క్యాంటీన్లలో సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి అందరికి పంచిపెట్టారు. అన్నా క్యాంటీన్‌లో అందరితో కలిసి ఎమ్మెల్యే సోమిరెడ్డి భోజనం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. రూ.5కే భోజనం అందించి పేదల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు తెచ్చారు 2019 జూన్ వరకు విజయవంతంగా సాగిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అర్ధంతరంగా మూసేసి పేదల నోటికాడి కూడు తీసిందన్నారు. తమిళనాడులో జయలలిత సీఎంగా ఉన్నప్పుడు అమ్మ క్యాంటీన్లను ప్రారంభించారు. ఆ తర్వాత వచ్చిన స్టాలిన్ ప్రభుత్వం వాటిని మూసేయలేదు.. అదే పేరుతో కొనసాగిస్తూ పేదల ఆకలి తీరుస్తోందిఏపీలో జగన్మోహన్ రెడ్డి ఆ సంస్కారం చూపించలేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు, ముత్తుకూరు అన్న క్యాంటీన్లను కూడా మూసేశారని, ఈ రోజు చంద్రబాబు నాయుడి పుట్టినరోజు సందర్భంగా భువనేశ్వరమ్మ రూ.76 లక్షలు కట్టి రాష్ట్రమంతా అన్న క్యాంటీన్లలో ఉచితంగా భోజనం పెట్టించిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడేదన్నారు. ఏపూటకు ఆ పూట రాజకీయం కాకుండా భావితరాల బంగారు భవిష్యత్తును కాంక్షించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడని కొనియాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్ పథకం అమలు చేస్తున్నారు పింఛన్ల కోసం దేశంలోని ఏడు పెద్ద రాష్ట్రాలు కేటాయించే బడ్జెట్‌కి సమానంగా ఒక్క ఏపీలో ఖర్చు పెడుతున్నారన్నారు. రాష్ట్రానికి పెద్దసంఖ్యలో పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాల మెరుగుపరుస్తున్నారు. మనుబోలు మండలం మడమనూరు వద్ద రూ.3600 కోట్లతో స్టీల్ పరిశ్రమ రాబోతోందని పేర్కొన్నారు. రామదాసుకండ్రిగలోనూ 57 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. పనులు మొదలుపెట్టే సమయంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి హైకోర్టులో కేసు వేయించి స్టే తెచ్చారన్నారు. తన అల్లుడి కోసం కారుచౌకగా కొట్టేసిన భూముల్లో పరిశ్రమలు ఎలా పెడుతారంటూ లిటిగేషన్లు పెడుతున్నాడని, ఆ కంపెనీలోనూ రోజుకో ఎండీని తెరపైకి తెస్తుందన్నారు. ఇప్పటికి ముగ్గురు కృష్ణలు మారిపోయి నాలుగో ఎండీ వచ్చారని తెలిపారు. బినామీ కంపెనీ బతుకు ఎలా ఉంటుందో అనే దానికి ఇదే నిదర్శనం అత్యాశతో పోర్టు రోడ్డులో అక్రమ టోల్ గోట్ పెట్టి కంటైనర్ టెర్మినల్ నే తరిమికొట్టేశారన్నారు. మదనపల్లికి మించి సర్వేపల్లిలో భూఅక్రమాలు జరిగాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడటం, ఇప్పుడు స్టేలు తెచ్చుకోవడం వారికి అలవాటుగా మారిందన్నారు. పేదలకు దక్కాల్సిన భూములతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన భూములను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, వివిధ గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్లో అర్హత లేని ఉపాధ్యాయులు

– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని, ప్రైవేట్ స్కూల్లో ఇష్టానుసారంగా ఫీజులు పేద మధ్యతరగతి వర్గాల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం నియంత్రించాలని కలెక్టర్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి వినతిపత్రం ద్వారా కోరారు. స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ స్కూల్లో అర్హత లేని ఉపాధ్యాయులను నియమించుకుంటున్నారని, నామమాత్రపు జీతాలు ఇచ్చి ఎటువంటి సదుపాయాలు లేకుండా స్కూల్స్ నడుపుతున్నారని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కలెక్టర్‌ను కోరారు. ఎక్కడ నిబంధనలు ఆట స్థలాలు ఫైర్ సేఫ్టీ లాంటి నిబంధనలు పాటించకుండా స్కూల్స్ నడుపుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. అంతే కాకుండా కమిషనర్ నందన్ కలిసి వినతి పత్రం ద్వారా మొక్కల అవినీతిపై విచారణ జరపాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్, లీగల్ సెల్ కన్వీనర్ సుధీర్, రూరల్ మల్లికార్జున్ రెడ్డి కిషోర్, సేవాదళ్ సుజాత, హనీఫ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నెల్లూరు సిటీ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : జాతీయ బీసీ సంక్షేమ సంగం అధ్యార్వంలో సోమవారం నెల్లూరు నగరంలోని హరనాధపురం గల హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంచార్జి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎలాగల నూకణమ్మ పాల్గొని ఈ నెల 26న బీసీ సంగం అధ్వర్యంలో నెల్లూరులో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని, ఈ సమీవేశానికి జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హాజరవుతారన్నారు. అలాగే జాతీయ, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరుకనున్నారన్నారు, ఈ సమావేశానికి విశిష్ట అతిధులుగా రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, బీసీ రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరావు, అధ్యక్షుడు కొనకల్లా నారాయణ రావు, అంగిరేకుల అధిశేషులు తదితరులు పాల్గొంటారని తెలియజేశారు. నెల్లూరు జిల్లా నుంచి జాతీయ విభాగనికి ఆరుగురు, రాష్ట్ర కమిటీకి 10 మంది, జిల్లా కమిటికి 10 మందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడు సమాధి శ్రీనివాసులు యాదవ్, జిల్లా ఇంచార్జి బాధభాగ్ని రమణ రాజుని నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరల సుబ్రహ్మణ్యం, జాతీయా మహిళా ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట జ్యోతి, జాతీయ కార్య నిర్వహణ కార్యదర్శి నక్కల నాగరాజు, జాతీయా కార్యదర్శి పి. గోపాల్ యాదవ్, గంగుల మధు సూదన్, యు. వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో సీఎం చంద్రబాబుపాత్ర కీలకం

కోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రాష్ట్రాభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాత్ర కీలకమని కోట మండల చెందోడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బి.రఘరామయ్య అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆయన విద్యానగర్‌లో కెక్‌కట్ చేసి కార్యకర్తలకు పంపిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండటం తెలుగుజాతి అదృష్టమని, నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం అంకిత భావంతో పని చేస్తూ యువత కోసం పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి భవిష్యత్తుకు భరోసా కల్పించనటువంటి నేత అని కొనియాడారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. ఆయన వెంట జలసంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, మల్లి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జంక్ ఫుడ్స్‌పై పిల్లల్లో అవగాహన పెంచాలి

పోతిరెడ్డిపాలెం(కోవూరు) ఏప్రిల్ 20ప్రభాతవార్త : కోవూరులపోతిరెడ్డిపాలెం తిప్ప గిరిజన కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ తదితర అంశాలపై గర్భవతులకు, బాలింతలకు , తల్లులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుమిత్ర మాట్లాడుతూ గర్భవతి అయినప్పటి నుంచి ప్రసవించే వరకు బలవర్థకమైన పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భవ తులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో పాటు గ్రామాల్లో లభించే ఆకుకూరలు కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రంకు వచ్చే చిన్నారులకు జంక్ ఫుడ్స్‌ను అందించరాదన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న టీవీల ద్వారా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలను తల్లులు సందర్శించి వారి బిడ్డలను కేంద్రంలో చేర్పించేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, తల్లులు ఉన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

గూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:అగ్నిమాపక వారోత్సవాలులో భాగంగా ఏడవ రోజు గూడూరు అగ్నిమాపక కేంద్రంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రోస్పెరో స్కూల్ కరస్పాండ్ దశరధ రామిరెడ్డి, కో కరెస్పాండంట్ శివశంకర్ రెడ్డి, సాయి విద్యానికేతన్ హెచ్.ఎం జమీర్‌లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరధ రామిరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలిసిన జాగ్రతలు గురించి వారం రోజులు గూడూరు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది స్కూల్స్, సినిమా హాల్స్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్సు స్టాండ్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, ఇండస్ట్రీస్ నందు డెమో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అగ్నిమపక శాఖ సేవలు ఎంతో వున్న తమయినదని కొనియాడినారు ఏదైనా ప్రమాదం సంబవించినపుడు 101 నెంబర్‌కు కాల్ చేసిన మేము వెంటనే స్పందించి మీకు మా సేవలు ఎల్లవేళలా అందిస్తామని గూడూరు అగ్నిమాపక అధికారి రమణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విజయకుమార్, శ్రీనివాసులు, ప్రదీప్, నారాయణ, శ్రీహరి, చంద్రశేఖరం, తదితరులు పాల్గొన్నారు.

తిప్పపోరంబోకు స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

ఆత్మకూరు, ఏప్రిల్20,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో తిప్ప పోరంబోకుగా పిలవబడుతున్న స్థలంలో ఎన్నో ఏళ్ళ నుండి నివసిస్తున్న కుటుంబాలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్‌రాజ్ కోరారు. తిప్ప పోరంబోకు స్థలాల పరిరక్షణ కోసం వ్యక్తిగత శాశ్వత పట్టాలు అందించాలని ఈనెల 22న ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేయాలని, కావున 22వ తేదీ ఉదయం 10గంటలకు ఈప్రాంత వాసులతోపాటు పట్టణంలోని ప్రజా సంఘాలు, మేధావులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొనాలని డేవిడ్‌రాజు కోరారు.

చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీని కలిసిన కమీషనర్

బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇనుమల చిన్నబాబు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాదపూర్వకంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీని కలిశారు.

నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

నెల్లూరు క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ మండలంలోని ఆకుతోట ప్రాంతంలో అబిరామ్ హోటల్ ఎదురుగా సోమవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన ఉదయం సుమారు 5:40 గంటల సమయంలో చోటు చేసుకోగా ఉదయం 10 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడప జిల్లానివాసులు లగసాని పృధ్వీరాజ్ (19), నల్లమెకాల రాకేష్ యాదవ్ (19), వడపల్లి మొహమ్మద్, సంకా లోకేష్ కుమార్ కలిసి ఏపీ40 కేకే 6649 నంబర్ గల ద్విచక్ర వాహనంపై ముత్తుకూరు వైపు ప్రయాణిస్తున్నారు. ఈ వాహనాన్ని లోకేష్ నడుపుతుండగా, మిగతా ముగ్గురు వెనుక కూర్చున్నారు. ఈ క్రమంలో రోడ్డుపై ముందుగా నిలిపి ఉన్న ఆటోను వారి వాహనం ఢీకొట్టడంతో బైక్ కుడి వైపుకు పడిపోయి అందరూ రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో వెనుక నుండి వేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న ఏపీ39 టీవీ 3549 ట్రాక్టర్ రోడ్డుపై పడిపోయిన వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పృధ్వీరాజ్ తలకు తీవ్ర గాయమై, రాకేష్ యాదవ్ ఛాతి భాగంలో తీవ్ర రక్తస్రావం కావడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. లోకేష్ కుమార్‌కు స్వల్ప గాయాలు కాగా, వడపల్లి మొహమ్మద్ కుడిచేతి మధ్యవేలికి గాయమైంది. స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు పృధ్వీరాజ్ తల్లి రామాజీ భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన అగ్నిమాపక వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే

కోట, ఏప్రిల్ 20 ప్రభాత వార్త : కోటలో అగ్నిమాపక నూతన వాహనాన్ని సోమవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 1987లో కోటలో అగ్ని మా పక కేంద్రం మంజూరైతే నాటి నుంచి నేటి వరకు ఆవాహ నమే ఉందని పేర్కొన్నారు. పాత వాహనంతో సమయానికి మ ంటలను ఆర్ప లేక సిబ్బంది ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలి పారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత ఆధ్వర్యంలో రాష్ట్రంలో 106 నూతన అగ్నిమా పక వాహ నాలను ప్రారం భించినట్లు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా వాహనం అందుబాటులో ఉంటు ందన్నారు. జలీల్ అహ్మద్, మధు యాదవ్, నెల్లూరు మోహన్‌రెడ్డి, పాదర్తి కోటే శ్వరరెడ్డి, చెంగల్‌రావు, చల్లా సురేష్, బాలాజీశెట్టి, తిరుమల శెట్టికోటేశ్వరంవు, అగ్నిమాపకఅధికారిశ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, రేగడిచెలిక

కొడవలూరు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.04/2026 — తేది: 21.04.2026

టెండరు ప్రకటన

శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలము, రేగడిచెలిక గ్రామ పంచాయితీకి 2026-2027 సం॥నకు అనగా తేది:01-04-2026 నుండి 31-03-2027 వరకు ఈ క్రింది షెడ్యులులో తెలిపిన ప్రకారము సీల్డు టెండరులు కోరబడుచున్నవి. టెండర్ల నందు పాల్గొనదలచిన వారు తేది: 27-04-2026 న ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు డిపాజిట్లు చెల్లించి సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. మరియు అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షమున సీల్డు టెండర్లు తెరవబడును.దాఖలు చేయువారు ఈ క్రింద తెలిపిన విధంగా నిర్ణీత ధరావత్తు రేగడిచెలిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో చెల్లించి తగు రశీదు పొంది టెండరును జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును.ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పని వేళలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండర్ వివరములు (తే: 01.04.2026 ది. నుండి తే: 31.03.2027 ది. వరకు)	ధరావత్తు
1	2026-27 సం॥నకు వీధి విద్యుత్ దీపములు, విడిభాగములు దఫాల వారిగా సరఫరా చేయుటకు	రూ.100/-
2	2026-27 సం॥నకు PWS స్కీము విడిభాగములు దఫాల వారిగా సరఫరా చేయుటకు	రూ.100/-
3	2026-27 సం॥నకు గ్రామపంచాయితీకి అవసరమగు ఎల్.ఎఫ్. ఫారములు, రిజిష్టర్లు మరియు స్టేషనరీ సరఫరా చేయుటకు	రూ.100/-
4	2026-27 సం॥నకు ప్రజారోగ్యము మరియు పారిశుద్ధ్య వస్తువులు, సామాగ్రి మరియు పనిముట్లు సరఫరా చేయుటకు	రూ.100/-
5	2026-27 సం॥నకు PWS మోటార్లు, పంపుసెట్లు, స్టార్టర్లు మరియు ఇతరములు రిపేర్లు మరియు రివైండింగ్ చేయుటకు	రూ.100/-
6	2026-27 సం॥నకు గ్రామ పంచాయితీ యందు ఈ దిగువ సూచించిన సేవలు అందించుటకు గాను కాంట్రాక్టు లేబరును 11 మందిని సరఫరా చేయుట కొరకు. 1) స్వీపర్లు-5 మంది 2) PWS స్కీం ఆపరేటర్లు – 5 మంది 3) ఎలక్ట్రిషియన్ -1 వెరసి మొత్తం-11 మంది. (జి.ఓ.యం.స్.నెం.551)	రూ.1000

గమనిక: షరతులు వర్తించును పై టెండర్లు ఆమోదము తెలుపుటకు లేదా రద్దు పరచుటకు గాని తుది నిర్ణయము గ్రామ పంచాయితీ వారిదే. టెండరు తేదీ నాడు సెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయము పనివేళలో స్వీకరించబడును. విధి నిర్వహణలో ఏదేని ప్రమాదములు జరిగిన యెడల గ్రామ పంచాయితీ వారు బాధ్యులు కారు మరియు ఎటువంటి నష్ట పరిహారం చెల్లించబడదు.

సం/- టి.నారాయణ రావు, పంచాయతీ అభివృద్ధి అధికారి, రేగడిచెలిక గ్రామ పంచాయతి.
కొడవలూరు మండలము, SPSR నెల్లూరు జిల్లా

గ్రామ పంచాయితీ కార్యాలయము - చెర్లోపాలెం

కోవూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2026 — తేది: 20.04.2026

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, చెర్లోపాళెం గ్రామ పంచాయతీ 2026-2027 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన కార్మికులను సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులో పాల్గొనదలచినవారు తేది 30-04-2026 గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలుచేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయం పనిచేయువేళలలో సంప్రదించగలరు.

షెడ్యూలు

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు
1	తేది.01.04.2026 నుండి 31.03.2027 వరకు గ్రామపంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం ఇద్దరు (01) ఒకరును, మంచి నీటి సరఫరా నిర్వహణ స్కీము పనులను చేయుటకు (1) ఒకరును మొత్తం ఇద్దరు (2)ను నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒకనెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు. (షరతులు వర్తించును). GO MS No.551 Dt.27.03.1999 మరియు GO MS No.57 Dt 13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను.	రూ.2000

సం/- పంచాయతీ కార్యదర్శి,
చెర్లోపాలెం గ్రామ పంచాయతి, కోవూరు మండలం

ఆకలి లేని సమాజాన్ని నిర్మించడం ముఖ్యమంత్రి సంకల్పం

వింజమూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని వింజమూరులో అన్న క్యాంటీన్ వద్ద ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రికి హృద యపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడమే పరమ లక్ష్యంగా భావించే నాయకుడు చంద్రబాబునాయుడని, ఆయన ఆలోచనల నుంచి పుట్టిన అన్న క్యాంటీన్లు నేడు లక్షలాది పేదలకు ఆకలి తీరుస్తూ వారి జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు. ఆకలి లేని సమాజాన్ని నిర్మించడం ముఖ్యమంత్రి సంకల్పమని, ఆ దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. అనంతరం అన్న క్యాంటీన్‌కు భోజనం కోసం వచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే స్వయంగాభోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. తరువాత వింజమూరు బీసీ కాలనీలో కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఉచిత మంచినీటి కేంద్రం ప్రాంగణంలో స్థానిక నాయకులు, షేక్ రఫీ, షేక్ ఖాదర్, రమణయ్య, మాధవ, చంద్ర, భాగ్యమ్మ, శేషయ్య, సీనయ్య, అభిమానులు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ పాల్గొన్నారు. అక్కడ భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందోత్సాహలతో వేడుకలు జరుపుకున్నారు. హ్యాపీ బర్త్‌డే సీఎం సార్ అంటూ నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, టెలికాం డైరక్టర్ తాటికొండ అనూష, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీతారాంపురం మాజీ కలివెల జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, గూడ నవీన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రఫీ, తిరుపతి ఆచారి, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : విద్యార్థులకు విద్యాపరంగా అవసరమైన అన్ని సదుపాయాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి 22 మంది చిన్నారులను అంగన్‌వాడీ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మంచి ప్రావీణ్యం పొంది నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బోధన సాగుతుందన్నారు. ముఖ్యంగా బోధనలో మంచి మెళుకువలు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన అందిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా విద్యాకిట్లతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నాయన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు కూడా వారి పక్క ఇళ్లలో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల విషయాలపై అవగాహన కల్పించి వారు కూడా పాఠశాలలో చేర్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో కూడా లేని వసతులు ఈ పాఠశాలలో ఉన్నాయని, ఇటువంటి మంచి అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కేవలం ఫీజులు దండుకుంటారే తప్ప బోధన ఆశించిన మేర ఉండదన్నారు. మనబడి-జ్ఞానబాట కార్యక్రమంలో భాగంగా పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయురాలు సోఫియా కిరణ్మయి, సురేంద్రనాథ్, అంగన్‌వాడీ కార్యకర్తలు , ఉపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా పల్లకి సేవ



కోవూరు, ఏప్రిల్20 ప్రభాతవాం : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో త్రయోదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివభక్త బృందం సభ్యులు సురేష్, మోహన్, సుకుమార్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

సదరంకు వచ్చే వారు అన్ని పత్రాలతో హాజరు కావాలి

కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సదరంకు వచ్చే ప్రతి ఒక్కరూ నిర్దేశించిన ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని డాక్టర్ అమృత తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సదరంకు వచ్చిన వారిని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిర్దేశించిన ధృవీకరణ పత్రాలతో వస్తేనే సులువుగా వారికి సేవలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 22 మందికి సదరం పరీక్షలు నిర్వహించారు.

వినతుల వెల్లువ

– విచారణ జరిపి న్యాయం చేస్తాం – ఎస్‌పి అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల, అదనపు ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 158 ఫిర్యాదులు స్వీకరించారు. వినతులు పునరావృతం కాకుండా, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీదారులకు వేసవి తాపం నుండి ఉపశమనం చేకూర్చటానికి అన్ని ఏర్పాట్లు చేయాలనీ ఎస్‌పి ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలతో జవాబు దారీతనంతో వ్యవహరించాలని, ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి పరిష్కరించాలన్నారు. జలదంకికి చెందిన మహిళ, తన మైనర్ కుమార్తె ఈనెల 16వ తేదీ నుంచి కనిపించడం లేదని పై విషయమై జలదంకి స్టేషన్ లో కేసు నమోదైనట్లు, విచారించి న్యాయం చేయమని కోరారు. అనంతసాగరంకు చెందిన మహిళ, తన భర్త గత నెల 23న మరణించాడని, తన మామ, మరిది డబ్బుల కోసం తన భర్తతో గొడవకు దిగి ప్రేరేపించినందువల్ల గడ్డి మందు తాగి చనిపోయినట్టు పై విషయమై దర్యాప్తు జరిపి న్యాయం చేయమని ఫిర్యాదు చేశారు. నెల్లూరు రూరల్‌కు చెందిన వివిఎస్ కృష్ణాజి, కొండా శివకుమార్ అనే వ్యక్తి దగ్గర, భవాని న్యూ టౌన్లో విల్లా కొనుగోలు సందర్భంగా సెక్యూరిటీ పర్పస్‌కు యిచ్చిన బ్లాంక్ చెక్కులను దురుద్దేశ్యంతో తన అనుచరుల ద్వారా వాటిని బ్యాంకు నందు సమర్పించి లోన్ తీసుకునట్టు అడిగితే ఇబ్బందులకి గురిచేస్తునట్టు, తన లాగే మరికొందరు ఇలా ఇబ్బంది పడుతునట్టు, విచరించి న్యాయం చేయమని పిర్యాది కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏఎస్పి దీక్షా, ఎస్బి డీఎస్పి వి.ధీరజ్ వినీల్, మహిళా స్టేషన్ డీఎస్పీ యు. సత్యనారాయణ, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంట్రోల్ రూమ్ సీఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాస రెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

జువ్వలదిన్నె హార్బర్ వివాదం మత్స్యకార హక్కులపై అనిల్ ఘాటు ఆరోపణలు

కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :మత్స్యకారుల హక్కులను కాపాడేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ పేర్కొన్నారు. అప్పట్లో సాగర్ డిఫెన్స్ అకాడమీకి శంకుస్థాపన చేసి, హార్బర్ నిర్మాణానికి సుమారు 75 ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. అయితే ఇది అనుబంధ పరిశ్రమ కాదనే అనుమానం తమకు ఉందని చెప్పారు. మత్స్యకారులను ఒప్పించి, నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించడం అనుమానాస్పదమని విమర్శించారు. 2019లో జగన్ ప్రభుత్వం బీసీ వర్గాల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, పట్టపు కార్పొరేషన్ ఏర్పాటుపై కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. జువ్వలదిన్నె పర్యటన సందర్భంగా పట్టపు కార్పొరేషన్ ఏర్పాటు, నిధులు, వలలు, పడవలు మరియు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తామని జగన్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తమిళనాడు తరహా విధానాలు అమలు చేయాలని అనేకసార్లు జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్ విషయంలో అప్పటి నేతలు సబ్‌కాంట్రాక్టులు తీసుకుని లాభాలు పొందారని, కానీ హార్బర్‌ను పూర్తి చేసి అప్పగించలేదని ఆరోపించారు. ఇందులోని 26 ఎకరాలను సాగర్ డిఫెన్స్ లిమిటెడ్‌కు అప్పగించారని తెలిపారు. బోట్ల చోరీలు, ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోలీసులు చూస్తూ ఉండిపోతున్నారని విమర్శించారు. గత 79 సంవత్సరాల చరిత్రలో 10 హార్బర్లు ఏర్పాటు చేయించిన ఘనత జగన్‌దేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మత్స్యకారుల పథకాల్లో తక్కువ సబ్సిడీ ఉందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 90!! సబ్సిడీ ఇచ్చిందని గుర్తుచేశారు. బీసీ వర్గాలకు ఉన్న 40!! రిజర్వేషన్‌ను 60!!కు పెంచాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో జగన్ ప్రభుత్వం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మత్స్యకారులకు సహాయం చేసిందన్నారు. పాకిస్తాన్‌లో చిక్కుకున్న మత్స్యకారులకు రూ.5 లక్షల సహాయం అందించారని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 60!! సబ్సిడీ ఇవ్వాలని కోరారు. బోట్ల చోరీ అంశంపై ఈ నెల 22న తుది తీర్పు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యవహారం ప్రభుత్వం కోసం ఒక గుణపాఠంగా మారుతుందని అన్నారు. మత్స్యకార భరోసా పథకం 2024లో కూటమి ప్రభుత్వం ఏడాది పాటు అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరి పింగారి శ్రీనివాసులు, కొండూరు శ్రీనివాసులు, కొండూరు చంద్ర, బుచ్చింగారి తిరుపతయ్య, తొలిసింగారి మోహన్, కూనసి జయప్రకాశ్, బాషా, మోహన్, దొర రాజు, సొసైటీ ప్రెసిడెంట్ రామారావు, వావిలి గోవిందయ్య, కొండూరు బంగారయ్య, కాటంగారి జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆద్వర్యంలో కోటి 60 లక్షలు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా మెప్మా ఆద్వర్యంలో కోటి 60 లక్షల రూపాయాలు రుణాలకు సంబందించిన చెక్కులను కోవూరు శాసనసభ్యురాలువేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని ఆమె కొని యాడారు. మహిళా సాధికారతకు చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేకుకట్ చేసి మెప్మా ,పొదుపు మహిళలకు తినిపించారు. అందరు ముక్త కంఠంతో హ్యాపి బర్త్‌డే చంద్రబాబు నాయుడు అని కీర్తించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మెప్మా సిఇఒ అంకయ్య, నర్మద మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మంచి మనిషిగా మంచి పౌరుడిగా రూపుదిద్దుకోవాలి: పోర్ట్ సిఈఓ జగదీష్ పటేల్

ముత్తుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతి విద్యార్థి మంచి మనిషీగా మంచి పౌరుడిగా గుర్తింపు పొందాలని అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం కృష్ణపట్నంలోని అదానీ వరల్డ్ స్కూల్ సిబిఎస్ఇ బోర్డు పరీక్షలు 2025-26 సాధించిన పదవ తరగతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ విద్యార్థులతో పాటు అధ్యాపకుల కృషి, సంకల్పాన్ని ఆయన ఈసందర్భంగా ప్రశంసించారు. పాఠశాలలో 95.60 శాతం మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన షట్ల ధన్విష్‌ను సత్కరించారు. తెలుగు భాషలో నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు షట్ల ధన్వి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులను షట్ల ధన్వి, ఇందుపూరు సనిత్ రెడ్డి, అన్నపూరణి, రామస్వామి, చెట్టియార్, జ్యోతిరాధిత్య, పొట్లూరు, షేక్ పుఫైజ్ అహ్మద్, షేక్ మీర్జియుద్దీన్, విధి శర్మ, దువ్వూరు ఆకాష్ రెడ్డిలను ఈ కార్యక్రమంలో సీఈఓ సత్కరించారు.

బుచ్చిలో ఘనంగా సిఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

బుచ్చి ఏప్రిల్ 20 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని ప్రభుత్వ వైద్యశాలలో హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్‌దొడ్ల విజయలక్ష్మీ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించా రు. పెద్దఎత్తున కేకున్ కట్ చేశారు. రోగులకు బిస్కెట్లు,బ్రెడ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళా అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. విద్యారంగానికి పెద్ద పీటవేస్తు యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, వేమిరెడ్డి దంపతులకు అండగా నిలివాలని పిలుపునిచ్చారు మండలంలోని టిడిపినేతలు పాల్గొన్నారు.

మీకు సైకిళ్లు ఇచ్చాం..

- 'సైకిల్'ను 'గుర్తు'పెట్టుకోవాలని అమ్మానాన్నకు చెప్పండి- ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సూచన

కోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ చెప్పారు. సోమవారం స్థానిక ఎవికెఆర్ జడ్పీబాలుర హైస్కూల్ క్రీడామైదానంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఎంఎల్సి, జిల్లా టిడిపి అధ్యక్షుడు బీద రవిచంద్ర చేతుల మీదుగా 207 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ మీ అందరికీ సైకిళ్లు ఇస్తున్నాం.. మీరు మీ ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పండి, సైకిల్ గుర్తును గురుపెట్టుకోవాలని చెప్పడంతో ఒక్కసారిగా సభలో నవ్వులు విరిశాయి. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ తల్లికి వందనం కింద బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. సైకిళ్ల పంపిణీ ఆలోచన చేసింది బీద రవిచంద్ర అని చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలో 1100 సైకిళ్లను తొలిసారిగా అందజేస్తున్నట్లు తెలిపారు. అందులో మొదటిసారి కోటలో సైకిళ్లు పంపిణీ చేయడమంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. కోట అంటే రాష్ట్ర చరిత్రలోనే ఓ పేరు ఉందన్నారు. కోట జిల్లా పరిషత్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి పాఠశాలలో పలు సమస్యలపై సభలో ప్రస్తావించగా, వెంటనే ఎమ్మెల్యే సునీల్‌కుమార్ స్పందించి రెండున్నర లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. మీకు స్కూలులో ప్రాథమిక మౌలిక వసతులు పరిష్కరించుకోవాలని చెప్పారు. క్రీడా వికాసం కింద 2.5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ మేరకు రెండురోజుల క్రితం చంద్రగిరి నుంచి శంకుస్థాపనను మంత్రి నారా లోకేష్ చేశారని చెప్పారు. ఈ నిధులు మంజూరులో జలీల్ అహ్మద్, సర్వోత్తమరెడ్డి ప్రోత్సాహం ఉందన్నారు. అనంతరం జిల్లా టిడిపి అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని కోట జడ్పీ ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన అందుతుందని, పల్లెల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రచారం చేసి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు వారి వారి పరిధిలో పాఠశాలలను దత్తత తీసుకుని మౌలిక వసతులు సమకూర్చాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా టిడిపి మైనార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకై అహర్నిశలు శ్రమిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం తపిస్తూ కష్టాలు అవమానాలను పంటి బిగువున భరిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దార్శనిక నాయకుడు నవ్యాంధ్ర రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యనారాయణ, తహశీల్దార్ కె.జయజయరావు, ఎంపిడిఓ దిలీప్‌కుమార్ నాయక్, డిప్యూటి డిఇఓ సనత్, ఎంఇఓ1 శిరీష, ఎంఇఓ2 మస్తానయ్య, డిజిఎం శేఖర్‌రెడ్డి, ఎటిఐసిజడ్ఎం భరత్, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, నాయకులు జలీల్ అహ్మద్, పలగాటి భాస్కర్‌రెడ్డి, నెల్లూరుమోహన్‌రెడ్డి, మధుయాదవ్, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, తీగల సురేష్‌బాబు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, ఎఎంసి ఛైర్‌పర్సన్ ప్రమీల, ఎంపిటిసిలు షంషుద్దీన్, దారా సురేష్ పాల్గొన్నారు.

మంత్రి నారాయణ పిలుపుతో నెల్లూరులో మిన్నంటిన సేవా కార్యక్రమాలు

- రాష్ట్ర వ్యాప్త అన్నదానాల కోసం 76లక్షల విరాళం ఇచ్చిన భువనమ్మ
- అన్నా క్యాంటీన్‌ల వద్ద పండుగలా సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త -వైద్యం నవ్యాంధ్రప్రదేశ్ రూపశిల్పి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి 76వ జన్మదిన సందర్భంగా నెల్లూరు స్టోన్ హౌస్ పేట ఆర్ఎస్ఆర్ స్కూల్ ప్రాంతంలోని అన్న క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మేయర్ దేవరకొండ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. సామాన్య ప్రజలతో పాటుగా క్యూలైన్‌లో వచ్చి అన్న క్యాంటీన్ భోజనాన్ని అందరితో కలిసి కూర్చుని భుజించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలన్నదే సీఎం చంద్రబాబునాయుడి ప్రధాన ఆశయమని, దానికి నిదర్శనమే ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా నారా భువనేశ్వరి 76 లక్షల రూపాయల భారీ విరాళంతో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాలని కొనియాడారు. మంత్రి నారాయణ పిలుపు మేరకు సిటీలోని అన్ని అన్న క్యాంటీన్లలో టీడీపీ నేతలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, జిల్లా అధికార ప్రతినిధి బాలాజీ, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

-మెగా రక్తదాన శిబిరంతో సేవా చాటింపు

వింజమూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు వింజమూరు మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం బొమ్మరాజు చెరువు సమీపంలోని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ క్యాంపు కార్యాలయం ఈ సంబరాలకు వేదికైంది. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలం మధ్య పండుగ వాతావరణం నెలకొంది. సేవా స్ఫూర్తి పురస్కరించుకుని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నెల్లూరు రెడ్ క్రాస్ సొసైటీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ తెలుగు యువత, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సామాజిక హితం కోరే ఇటువంటి కార్యక్రమంతో జన్మదిన వేడుకలు నిర్వహించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. అనంతరం కార్యకర్తల జయజయధ్వానాల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జై చంద్రన్న.. జైజై చంద్రన్న అనే నినాదాలతో క్యాంపు కార్యాలయం ప్రాంగణం మార్మోగింది. రక్తదానం చేసిన దాతలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ ఆప్యాయంగా పలకరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, మండల అధ్యక్షురాలు వనిపెంట హైమావతి, సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఎఫ్సీఐ డైరక్టర్ అంకినపల్లి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు. యువ నాయకులు చల్లా శ్రీనివాసులు యాదవ్, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, కర్ణం శ్రీనివాసులు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, వేమూరు దొరస్వామి నాయుడు, కటకం ప్రసన్న కుమార్, ఎన్నపల్లి పెంచలరావుతో పాటు రెడ్‌క్రాస్ ప్రతినిధులు మద్దూరి గోపాల్‌రెడ్డి, శివకోటరెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంబరాన్నంటిన సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

- ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆత్మకూరు పట్టణం

ఆత్మకూరు, ఏప్రిల్20,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో అమరావతి రాజధాని నిర్మాత, అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం సారథ్యంలో సోమవారం ఆధ్యాత్మిక శోభతో సిఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం సిఎం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మంత్రి ఆనం సుమారు 3గంటల పాటు హోమ కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని హోమ క్రతువు పూర్తిచేశారు.ఆధ్యంతం భక్తిభావం ఉట్టిపడేలా వేడుకలు కొనసాగాయి. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి వేలాదిగా 'ఆనం' అభిమానులు , ప్రజలు పాల్గొన్నారు..వచ్చినప్రతి ఒక్కరికి సకల ఏర్పాట్లను మంత్రి ఆనం కల్పించారు. అందరికి రుచికరమైన భోజనాలు అందించారు. ఎండవేడిమి దృష్ట్యా విరివిగా మజ్జిగ , జ్యూస్‌లు చల్లని తాగునీరు అందించారు. వేలాదిమందికి చీరలు పంపిణీ చేశారు. శ్రీశైలం , తిరుమల, అన్నవరం ప్రసాదాలను అందరికి ప్రత్యేకంగా తెప్పించి పంచిపెట్టారు. మంత్రి ఆనం చేపట్టిన ఏర్పాట్ల పట్ల ప్రతి ఒక్కరు ఆనందం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా వాలంటీర్లు అన్ని గ్యాలరీల వద్ద చురుగ్గా సేవలు అందించారు. ఈ వేడుకలకు ఎంపి బీద మస్తాన్‌రావ్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆకలి లేని సమాజం నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఆకలి లేని సమాజాన్ని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని అన్నా క్యాంటీన్‌లో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేయడమే కాకుండా స్వయంగా వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం అందించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా **ఆమె మాట్లాడుతూ** ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అన్నా క్యాంటీన్‌లలో భోజనం చేసే వారి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి 76 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారన్నారు. పేదవారి ఆకలి తీర్చడమే పరమావధిగా భావించే నాయకుడు చంద్రబాబు నాయుడు మేదస్సు నుంచి అన్నా క్యాంటీన్‌లు నేడు లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్నాయన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు అభిమానంతో తీసుకువచ్చే బొకేలు, పూలమాలలకు బదులుగా నారా భువనేశ్వరి స్ఫూర్తిగా ఆ డబ్బులను అన్నా క్యాంటీన్‌లకు విరాళంగా ఇవ్వాలని నాయకులకు హితబోధ చేశారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కోవూరు నియోజకవర్గంలోని విడవలూరు మండలంలో వీపీఆర్ నేత్ర వైద్యసేవలు ప్రారంభించామని, అదే విధంగా ముఖ్యమంత్రి డ్రీమ్ ప్రాజెక్టు పీ-4 ద్వారా నిర్మించిన మార్కెట్ కాంప్లెక్స్‌ను జన్మదిన కానుకగా ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నా క్యాంటీన్‌లో భోజనం చేసేందుకు వచ్చిన వారితో కలిసి భోజనం చేసి పలు విషయాలను ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, నేతలు సీహెచ్ పెంచలయ్య మాజీ సర్పంచ్ అమరావతి, శ్రీనివాసులు, సుబ్బానాయుడు, ఆజొన్నవాడ దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు వై. వెంకటరమణమ్మ, వెంకటేశ్వర్లు, జహం గీర్,, సాయిరెడ్డి, సాయి జయంత్‌రెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, విన్నకోట రాధాకృష్ణ, ఫిరోజ్‌ఖాన్, అశోక్ కుమార్, మధుసూదన్‌రావు, జెట్టి మదన్‌రెడు లక్ష్మీనరసారెడ్డి,చింతలపూడి పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌కుమార్ రెడ్డి, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, బాల రవి, కూటమి నేతలు శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు,, తదితరులు ఉన్నారు.

జిల్లాలో అవినీతి పెరుగుతోంది : చింత మోహన్...!

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్లు రూపాయలు అవినీతి 6 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు, 8 సంవత్సరాలుగా కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ వెల్లడించారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట సిలికా, క్వార్జ్ దోపిడీకి వ్యతి రేకంగా ధర్నా నిర్వహించారు. మాట్లాడుతూ కూటమి పాలనలో, నెల్లూరు జిల్లా పరిధిలో సంవత్సరానికి వెయ్యి కోట్లు రూపాయలు అవినీతి జరుగుతోందన్నారు. గూడూరు దగ్గర సిలికా, వెంకటగిరి దగ్గర క్వార్జ్, సత్యవేడు నియోజకవర్గంలో ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు. నెలకు రూ.300 కోట్లు రూపాయిలు నెల్లూరు జిల్లా పరిధిలో అవినీతి దాగి వుందన్నారు. జిల్లా కలెక్టర్‌కు తెలియకుండా, పోలీసులకు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతుందా? సహజ వనరులను కొంత మందికే కేటాయిస్తున్నారు. అందరికీ చెందాలన్నారు. కూటమి ప్రభుత్వంలో బంధు ప్రీతి ఎక్కువగా వుంది. ముఖ్యమంత్రి బంధువులకు గూడూరు దగ్గర సిలికా ఇచ్చారు. నిరుద్యోగులైన ఎస్సీలు, ఓబీసీలకు సిలికా, క్వార్జ్ గనులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 6 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. గత 8 ఏళ్లుగా పిఆర్‌సి పెండింగ్‌లో వుంది. పది రోజుల వ్యవధిలో పిఆర్‌సిపై కమిటీ వేసి పరిష్కరించాలన్నారు. అమరావతి చంద్రావతిగా మారుతోందన్నారు. మన్మోహన్ సింగ్ చేతులు మీదుగా వేసిన మన్నవరం బెల్ ఫ్యాక్టరీ ఎలాగైతే ఆగిందో, అమరావతి కూడా అట్లాగే ఆగిపోవడం ఖాయం అన్నారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమవారం ఉదయం చింతామోహన్ భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, రామచంద్రయ్య, దాసరి అంకయ్య, చందనమూడి శివ, సమీవుల్లా, ఎస్వీ సుబ్బారావు, చంద్రశేఖర్ రెడ్డి, నసీనా, యోగానంద్, రమణయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనాని కోలుకోవాలంటూ రంగనాధుని ఆలయంలో నేతల ప్రత్యేక పూజలు

నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త-విద్య ఇటీవల అనారోగ్యానికి గురైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకిని తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్,ఏఎంసీ డైరెక్టర్ గునుకుల విజయలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నగరంలోని స్థానిక రంగనాయకుల పేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి 501 టెంకాయలు కొట్టి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు ప్రజా సంక్షేమం కోసం విలాసమంతమైన జీవితాన్ని త్యాగంచేసి ప్రజల్లోకి వచ్చిన మహోన్నత నేత తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రజల కోసం కష్టపడుతూ అహర్నిశలు పాటుపడ్డారని తెలిపారు. ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న తమ నేతకు ఇటీవల అనారోగ్యానికి గురికావటం తమను మిక్కిలి బాధకు గురిచేసిందన్నారు. పవన్ త్వరగా కొలుకుని తిరిగి ప్రజా క్షేత్రంలోకి రెట్టించిన ఉత్సాహంతో తిరిగి రావాలని కోరుతూ నేడు రంగనాధుని ఆలయంలో స్వామి వారికి పట్టు వస్రాలు, పూలు,పండ్లు, వంటి నిత్యంకైంకర్యాలని సమర్పించి ప్రత్యేక పూజలు చేయటం జరిగిందన్నారు. పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వీరమహిళలు, రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో త్వరలోనే ఆయన కోలుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోర్‌కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్, ఆలయ పాలకమండలి సభ్యులు జూటూరు మహేష్‌శర్మ, బ్లూబర్డ్స్ సంస్థ అధినేత వేముల శివకృష్ణ, వీల్స్ఆన్ఐ ప్రతినిధులు చిత్తూరు బాలాజీ, కార్స్ 24 ట్రావెల్స్ నిర్వాహకులు కర్రెద్దుల అశోక్,హరి, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, వీరమహిళలు ప్రవల్లిక, ఆమని, భవాని, లత, నందిని, కృష్ణవేణి, పద్మ, సాయిలక్ష్మీ, హరి, రాజేష్, వర్షాచలం రాజేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందిస్తున్న సిఎం చంద్రబాబు



కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడని మాజీ మున్సిపల్ ఛైర్మెన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు కొనియాడారు. సిఎం 76వ జన్మదినం సందర్బంగా స్తానిక డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఆసుపత్రిలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో సోమవారం కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు, ప్రభాకర్‌నాయుడు, ఎస్.కె.మస్తాన్‌లు మాట్లాడారు. అమరావతి మన రాష్ట్ర ఏకైక రాజధాని అని దాని కోసం ఆకుంటిత దీక్షతో కేంద్ర ప్రభుత్వం ద్వారా చట్టం చేయించిన మేధావి, అపరచాణుక్యుడు నారా చంద్రబాబునాయుడని తెలిపారు. రాష్ట్రం కోసం మరెన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా రూపుదిద్దుకొనుటకు శాయశక్తులా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎ.బాష, పుల్లయ్య, మాలతి, నాగరాజు, అనంద్, కొంజేటి వెంకటసాయి ప్రశాంత్, రత్నవం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌చే చలివేంద్ర ప్రారంభం

- వ్యవసాయ శాఖ, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్స్ ఆద్వర్యంలో ఏర్పాటు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త జిల్లాలో వడగాలులు మొదలైన దృష్ట్యా ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని, గంట గంటకు మంచి నీరు త్రాగాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. సోమవారం స్థానిక గాంధి బొమ్మ విగ్రహం వద్ద వ్యవసాయ శాఖ, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీస్, రెవిన్యూ శాఖలు చాలా చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రైవేటు సెక్టార్, సివిల్ అసోసియేషన్లు తదితర రానున్న 60 రోజులలో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సేవకు మించిన సేవ లేదని అన్నారు. ఎక్కువ చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ అందించిన వాటికి పోటీలు పెట్టి రానున్న ఆగష్టు 15,2026న ఇంచార్జ్ మంత్రి మరియు జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. కావున జిల్లాలో ఎక్కువ చలివేంద్రాలు ఏర్పాటు చేసి పోటీకి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నీటి కొరత లేదని, కండలేరు, సోమశిల జలాశయాల్లో సమృద్ధిగా నీటి లభ్యత ఉందన్నారు. జిల్లా వ్యవశాయ అధికారి సత్యవాణి, వివిధ అసోసియేషన్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్‌చే స్టైల్ బిచ్చగాళ్ళ పునరావాస కేంద్రం ప్రారంభం

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త పరిస్థితుల ప్రభావం, అనివార్య కారణములచే యాచక వృత్తిపై ఆధారపడుతున్నారని, అలాంటి వారికి పునరావస కేంద్రాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కొనియాడారు. సోమవారం స్థానిక ఎ.ఆర్.డి సంస్థ మునిసిపల్ కార్పోరేషన్ సౌజన్యంతో స్థానిక 38వ డివిజన్‌లో స్టైల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రాష్ట్ర నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా **జిల్లా కలెక్టర్ మాట్లాడతూ** యాచక వృత్తి లో ఉన్న వారిని గుర్తించి పునరావాస కేంద్రానికి చేర్చి వారికి అవసరమైన ప్రథమ చికిత్స చేయడం జరుగుతుందన్నారు. వారికి భోజన వసతి, నివాస సదుపాయంతో పాటు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తొలిసారిగా జిల్లా ప్రధాన కేంద్రంలో ఈ పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది జీత బత్యాలు, మౌలిక వసతుల ఏర్పాటు, భోజన వసతికి సుమారు 54 లక్షల రూపాయలు సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. బిక్షాటన నిర్మూలనకు పునరావాస కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. వారిలో ఆత్మా గౌరవం నింపు నైపుణ్యతా శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకులు **కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ** స్టైల్ కేంద్రాని తోలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తద్వారా యాచక వృత్తిలో ఉన్న వారికి సమాజంలో క్రమ జేవనానీకి అవకాసం ఏర్పడుతుందన్నారు. స్టైల్ కార్యాలయా సేవలు మరింత మందికి జీవన శైలి మార్పుకు దోహద పడతాయని అభిప్రాయ పడ్డారు. తొలుత కార్యాలయంలోని ఏర్పాట్లను, మరుగు దొడ్లు, బెడ్ రూము లు, వంట శాలలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, కోటం రెడ్డి గిరిధర రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ నందన్, ఎ.ఆర్.డి సంస్థ ప్రతినిధి బషీర్, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పి4 స్ఫూర్తితో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

సిఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా మానవత్వం చాటుకున్న మలిశెట్టి దంపతులు

కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్బంగా కావలి తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సోమవారం మాజీ ఏఎంసి ఛైర్మెన్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి దంపతు లు పి4 స్ఫూర్తితో 10మంది నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్లు పంపిణీ అనంతరం 100మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు మలివెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులు కావలి నియోజకవర్గం పి4 కోఆర్డినేటర్ గుండె మదుగుల సత్యానందం, టిడిపి నాయకులు ఊస వెంకట్రావు, కుందుర్తి కిరణ్‌కుమార్, షేక్ ఖలీల్, జనిగర్ల మనోహర్, ఉప్పాల శ్రీనివాసులు, సంయుక్త సేవాసంస్థ సీనియర్ సభ్యులు పిఐ.జాఫర్‌ఖాన్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర, మలిశెట్టి అభిమానులు పాల్గొని సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థుల మద్య కేక్‌కట్ చేసి సిఎం చంద్రబాబునాయుడుకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సేవాసంస్థ ద్వారా సుమారు 2లక్షల రుపాయలు వరకు ఖర్చు పెట్టి పేదలకు భరోసా కల్పించిన మల్లిశెట్టి వెంకటేశ్వర్లు విజయలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్బంగా మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను ఎంతగానో గౌరవించే రాష్ట్ర సిఎం పుట్టినరోజు సందర్బంగా పేదల కోసం తీసుకువచ్చిన పి4ని స్ఫూర్తిగా తీసుకొని పది మంది నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్లు పంపిణీ చేసి ఆ కుటుంబాలకు భరోసా కల్పించామని తెలిపారు. పేదలకు అన్నదానం చేయడం మరింత సంతోషంగా ఉందన్నారు. పి4 పథకం పేదలకు వరం అని తెలిపారు. తనకు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చిన సిఎం నారా చంద్రబాబునాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయనకు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్పూర్తిగా ప్రార్తిస్తూ ఉన్నామని తెలిపారు.

ఘనంగా దామిశెట్టి శ్రీనివాసనాయుడు విగ్రహావిష్కరణ

కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ప్రముఖ వ్యాపారవేత్త డిబిఎస్.ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాసనాయుడు ప్రథమ వర్ధంతి సందర్బంగా సోమవారం మాజీ మంత్రి,వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా కుల, మత వర్గా ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని రంగాల వారు దామిశెట్టి బంధుమిత్రులు, అభిమానులు, డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది వివిధ స్వచ్ఛందసంస్థలు, జిల్లాలోని వర్తక, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాసనాయుడు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి క్రిష్ణమోహన్, రాష్ట్ర తెలుగు సంస్కృతం అకాడమీ ఛైర్మెన్ ఆర్‌డి.విల్సన్, మాజీ జిల్లా కోఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటి ఛైర్మెన్ వీరి చలపతి, ఏఎంసి ఛైర్మెన్ పోతుగంటి అలేఖ్య మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, జెపి రాష్ట్ర కోశాధికారి కుందకూరి సత్యనారాయణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అలహరి సుధాకర్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, వివిద రాజకీయ పార్టీ ప్రముఖులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వారందరికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు, డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ సురేస్‌బాబులు కృతజ్ఞతలు తెలిపారు.

మలిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల

కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి ఛైర్మెన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన సందర్బంగా కావలి పట్టణ 9వ వార్డు టిడిపి అధ్యఓలు తుమ్మల వెంకటక్రిష్ణ ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మలిశెట్టి వెంకటేశ్వర్లు రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి మరి ఎంతో మందికి సేవ చేయాలని తుమ్మల వెంకటక్రిష్ణ కోరారు. పలువురు శాలువాలతపూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచిపెట్టి అభిమానాన్ని చాటుకొన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకొన్న బిఎంఆర్

కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామం నందు శ్రీ రుద్ర చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు నూతన శ్రీ వీరబ్రహేంద్ర స్వామి వారి ఆలయానికి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ సోమవారం విచ్చేసి శ్రీ వీరబ్రహ్మేందస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం గోశాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్‌కి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికి ఆయనను శాలువాలతో పూలమాలలతో ఘనంగ సత్కరించడం జరిగింది. ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎంపి బీద మస్తాన్‌రావు యాదవ్ స్వామిని కోరుకున్నారు.